# పసి మనసులు



మద్దులూరు
వెంకటరమణారావు

తెల్లవారేసరికి నిద్రలేచిన రాము, ఖాళీగా ఉన్న రెండవ భాగాన్నెవరో బాగుచేయడం చూచి, వంట గదిలో ఉన్న తండ్రి దగ్గరకు వెళ్ళి "ఎందుకు నాన్నా! ఆ ఇల్లు బాగుచేస్తున్నారు ?" అని ప్రశ్నించాడు

"ఎవరో ఆ ఇంట్లో వచ్చి ఉంటారట బాబూ" జవాబిచ్చి తన వంట పనిలో మునిగి పోయాడు తండ్రి

"వాళ్ళు ఏం పని చేస్తారు నాన్నా ?"

"పోలీసు పని చేస్తారట" ముక్తసరిగా జవాబిచ్చి తన పని తాను చేసుకోసాగాడు కృష్ణమూర్తి

ఆ జవాబుతో రాము మౌనం వహించాడు మెల్లగా బయటకు వచ్చి మంచం మీద కూర్చుని ఇల్లు బాగు చేస్తున్న ఆ పనివానివైపే చూస్తూ ఉండి పోయాడు రెండు నిమిషాలలా కూర్చుని తిరిగి వంట గదిలో ఉన్న తండ్రి దగ్గరగా వెళ్ళి కూర్చున్న రాముని చూచి "ఏమిరా ప్రొద్దెక్కలా ? ముఖం కడుక్కోనిరా, కాఫీ త్రాగుదువుగాని" అని ఆవిర్లు వెళ్తున్న నీళ్ళలో కాఫీపొడి ఒక చెంచాతో వేశాడు

"వాళ్ళనిక్కడకు రానివ్వమాకు నాన్నా !"

"ఎందుకని ?!" ఆశ్చర్యంగా కొడుకు ముఖం చూచి, "ఛీ ! ఒద్దకు వచ్చే వాళ్ళనా ? !" మరీ ఆశ్చర్య పోయాడు కృష్ణమూర్తి గిన్నె మీద మూత పెట్టి తిరిగి రామును చూస్తూ "ఎందుకని రామూ ! వాళ్ళు వస్తే ఏం ?" ప్రశ్నించాడు.

"వాళ్ళు మనుష్యుల్ని కొడతారు వాళ్ళు మంచి వాళ్ళు కాదు నాన్నా" రాము స్వరం తడబడింది. ముందున్న పొయ్యని చూస్తూ జవాబిచ్చాడు

పోలీసుల మీద ఈ అభిప్రాయం తన కొడుకు కెలా ఏర్పడిందో అర్థం కాలేదు కృష్ణమూర్తికి వాళ్ళెవరో ఇక్కడకు వచ్చి కాపురముంటారంటే యెంతో సంతోషమయింది తనకు పొరుగు సందడిగా ఉంటారు గదా అని తోడులేక ఒంటరిగా ఉంటున్న తన కొడుకు వాళ్ళతో కలిసి సంతోషంగా ఉంటాడు కదా అనుకున్నాడు కాని రాము వ్యవహారం తన ఆలోచనలకు పూర్తి విరుద్ధంగా ఉన్నది వాళ్ళతో కలిసి మెలిసి ఉండటం ఉండక పోవడం తర్వాత సంగతి పెద్ద మనుష్యులకు కష్టం

నవ్వుతాడు. చిట్టి అనుకరిస్తోంది. వాళ్ల ఆటకు ఆనందానికి అంటంటూ లేకుండా ఉంది వాళ్లకు మరీ దగ్గరగా పోయి కూర్చున్నది పద్మావతి

"చిట్టి పేరేమి టక్కాయ్ ?" ఉన్నట్లుండి ప్రశ్నించాడు రాము

"విజయలక్ష్మి"

"నే నట్లా పిలవ నక్కాయ్ చిట్టి అని పిలుస్తా బాగుందా అక్కాయ్ ?"

"బాగానే ఉంది అలాగే పిలువు బాబూ !"

చిట్టిని ఆడించసాగాడు తిరిగి రాముకు తల్లి లేదని, తండ్రి ఉపాధ్యాయుడని భర్త చెప్పగా విని ఉంది పద్మావతి ఆ పసివాని ముఖంలోకి జాలిగా చూస్తూ కొద్దిసేపు కూర్చుని చివరకు అడిగింది "నీపేరేమిటి బాబూ ?" అని

"రామూ !" తండ్రి కేకవేశాడు అదే సమయానికి "వస్తున్నాను నాన్నా !" తండ్రికి జవాబిచ్చి "నాపేరు అదేనక్కాయ్" నవ్వుతూ చిట్టిని ముద్దు పెట్టుకుని పద్మావతిచేతి కందించి "మళ్లీ యిప్పుడే వస్తానక్కాయ్" అంటూ వెళ్లిపోయాడు రాము

ఏడ్పు ముఖం పెట్టిన లక్ష్మిని తన హృదయానికి చేర్చుకొని "మామయ్య యిప్పుడే వస్తాడమ్మా" అని వోదార్చసాగింది పద్మావతి

మరునాడు యింక అరగంటకు తెల్లవారుతుందనగా నిద్రమంచం వదలి బయటకు వచ్చిన పద్మావతి పంచపాళిలో అలాగే నిలబడిపోయింది ఆరుబయట కృష్ణమూర్తి కసవు చిమ్ముతూ ఉన్నాడు పద్మావతి బయటకు రావడం కృష్ణమూర్తి గమనించలేదు భార్య చనిపోయిన నాటి నుండి గృహకృత్యాలన్నీ తనే నిర్వహించుకు పోతున్నాడు తెల్లవారేసరికి కసవు చిమ్మి, కళ్లాపి చల్లి

# పసి మనసులు

పూర్తిచేయడం ఆయన మొదటి పని ఒగుడాకులా తనపని చేసుకుంటున్నాడు పంచలో రాము నిద్రపోతూ ఉండడం చూచింది పద్మావతి

ఆ పనులన్నీ చేసుకునిపోతున్న కృష్ణమూర్తిని చూచిన పద్మావతి మనసు వ్యథాపూరితమైపోయింది కొద్ది క్షణాలు అలాగే నిలబడి చివరకు తన ఆలోచనల నుండి తేరుకొని కృష్ణమూర్తికి దగ్గఱగా పోయి "బాబాయ్ !" అని మెల్లగా పిలిచింది

ఉలిక్కిపడి వెనుతిరిగి చూచాడు కృష్ణమూర్తి మసకచీకట్లో పద్మావతిని గుర్తించి ఆశ్చర్యపోతూ "ఏమిటమ్మా ?" అని ప్రశ్నించాడు

ఆయనని పలకరించడం అదే మొదటిసారి పద్మావతికి తన మనసులోని మాట యెట్లా చెప్పాలో అర్థంగాక తికమక చెంది, చివరకు తడబడుతూ "నేను వచ్చానుగా బాబాయ్ !" అని అనగలిగింది

ఆమె మాటలోని భావం అంతుపట్టక విస్తుపోతూ "ఏమిటమ్మా నీ వనేది ?!" అని తిరిగి ప్రశ్నించాడు కృష్ణమూర్తి

"అదికాదు బాబాయ్ నేను చిమ్ముతాగా"

"ఓ ! దానికా నీవు వచ్చింది పరవాలేదులే అమ్మా ! నాకూ ఈ పని అలవాటైపోయింది" నవ్వుతూ అన్నాడు కృష్ణమూర్తి

ఆయన నవ్వుతూ మాట్లాడడంతో పద్మావతిలోని బెరుకు కాస్త చాలవరకు తగ్గిపోయింది "ఇదేలా బాబాయ్ ! ఇంట్లో ఎదిగిన ఆడబిడ్డ ఉండి యిట్లా మీరు పనిచేస్తూ వుంటే చూస్తూ వూరుకోవడమా ?" అంటూ కృష్ణమూర్తి చేతిలోని చీపురు కొరకు చేయి చాపింది పద్మావతి ఆమె పలుకులలోని వినయవిధేయతలు కృష్ణమూర్తిని ఆకట్టినయి తన చేతిలోని చీపురును ఆమె కందించి, కృతజ్ఞతాభారంతో మెల్లగా ఆచోటు వదలిపోయాడు

*　　*　　*


పద్మావతి వాళ్ల ఆ యింట్లో చేరి మూడు మాసాలు గడిచాయి రాముకు చిట్టితోటి అనుబంధం మరీ ప్రగాఢమైంది తోబుట్టువులు లేని పద్మావతికి ఆ కొరత లేకుండా చేశాడు రాము. బడికి పోయినప్పుడు మినహా తక్కిన సమయమంతా చిట్టిని ఆడించడంలోనే కాలం వెళ్లబుచ్చసాగాడు ఆ యింట్లో ఎంత చనువుగా తిరుగుతున్నా, శేషయ్యకు మాత్రం దూరంగానే ఉంటున్నాడు రాము తన భర్తను తప్పించుకొని యెందుకు తిరుగుతున్నాడో నన్న ప్రశ్నకు పద్మావతి ఇంతవరకూ తగిన సమాధానం పొందలేకపోయింది ఉండబట్టలేక అడిగినా విని విననట్లు నటించి, అక్కడనుండి నిశ్శబ్దంగా బయటపడుతుండేవాడు రాము

మధ్యాహ్నం బడినుండి యింటికి వచ్చిన రాము, తన పుస్తకాల సంచిని బేబిలుమీద ఉంచి చిట్టి దగ్గరకు పరుగెత్తుకొంటూ వెళ్లాడు నవ్వుతూ వచ్చిన చిట్టిని చంకకెత్తుకొని ముద్దులు కురిపించాడు చిట్టి నవ్వింది తృప్తి కలుగలేదు రాముకు గిరగిర తిరిగాడు కిలకిల నవ్వింది చిట్టి. మరలా తిరిగాడు చిట్టి తన నవ్వును హెచ్చించింది. చిట్టి నవ్వు చూచేకొలది రాములోని ఉత్సాహం ఇనుమడించింది మధ్యమధ్య ఆగకుండా అల్లిబిల్లి తిరుగసాగాడు కళ్లు మూసుకుంది చిట్టి కళ్లు తిరిగిన రాము తూలసాగాడు రాము తన స్థితిని గుర్తించలేకపోయాడు తిరుగుతూనే ఉన్నాడు చివరకు తూలిపడ్డాడు తలుపుమీద చేతులనుండి జారిన చిట్టి గడపమీద పడి కెవ్వుమంది తలుపు బందులు కమర్చిన యిత్తడి బుడుపు రాము నుదురు తాకింది "అమ్మా !" అని కేక పెట్టాడు మాట పలుకు లేకుండా కుప్పకూలి పోయాడు

పద్మావతి, కృష్ణమూర్తి పరుగెత్తుకుంటూ అక్కడక చేరి నిర్ఘాంతపోయారు ఆచోటు రక్తంతో ఎర్రబడిపోయింది పద్మావతి రోదనకు ఇరుగుపొరుగున ఉన్నవా రందరూ అక్కడకు చేరారు కొద్దిసేపటిలోనే డాక్టరు అక్కడకు చేరాడు ఎంతో ప్రయత్నంమీద ఆ యిద్దరి రక్తస్రావాన్ని అరికట్టగల్గారు కాని, వారిద్దరి నాడులూ బలహీనపడినయి వాళ్లనుండి రక్తం చాలవరకు పోయింది తిరిగి ఎవరిదైనా రక్తం వాళ్లకు ఎక్కించాలి లేకపోతే వాళ్ల ప్రాణాలకే చాల ప్రమాదం ఆ సంగతి డాక్టరు తెలియజేశాడు అక్కడ చేరినవా రందరూ సిద్ధమయ్యారు తమ రక్తాన్నివ్వడానికి.

పరీక్షించిన తరువాత "పద్మావతి రక్తం తప్ప మరెవరిదీ పనికిరా దన్నాడు అయినా యిద్దరికి కావలసిన రక్తం ఆమెనుండే తీయడం " తన సంశయాన్ని లస్పష్టంగా వెలిబుచ్చాడు డాక్టరు

"నాకేం భయంలేదు డాక్టరుగారు వాళ్లిద్దరూ బ్రతకాలి త్వరగా తీయండి ఆదుర్దాతో దీనంగా ప్రాధేయపడింది పద్మావతి



తన బిడ్డకు తన రక్తం పనికిరాదని తెలిసికొన్న కృష్ణమూర్తి మనసులోనే కుళ్ళిపోయాడు ఇద్దరికి కావలసిన రక్తం ఒక్కరినుండే తీయడం ప్రమాదమని సంశయిస్తూనే ఉన్నాడు డాక్టరు రాముకోసం ఆమె నిప్పుల్లో దూకడానికి సిద్ధపడడం సహించలేకపోయాడు కృష్ణమూర్తి "ఆమెనుండి రక్తం తీస్తే చిట్టికి సరిపోయినంతే తీయండి డాక్టరుగారు ఒక్క బొట్టు కూడా ఎక్కువ తీయకండి నా రక్తం తిరిగి పరీక్షించండి పనికివస్తే రాముకు ఉపయోగించవచ్చు పనికిరాదంటారా ఆపైన భగవంతుడే ఉన్నాడు" నిబ్బరంగా, నిశ్చలస్వరంతో అన్నాడు కృష్ణమూర్తి

కృష్ణమూర్తి పాదాలమీద వ్రాలిపోయింది పద్మావతి "నా బిడ్డల నిద్దర్నీ బ్రతికించు బాబాయ్! రాము ఏ పాపం చేయలేదు నా తమ్ముణ్ణి నాకు దక్కించు వాణ్ణి క్షమించు బాబాయ్" విలవిల లాడిపోయింది పద్మావతి ఆమె హృదయం చిన్నాభిన్నమైపోయింది

కృష్ణమూర్తి కేటూ తోచలేదు డాక్టరు కళ్ళలోకి అనుమానంగా చూచాడు నా తల్లికేలాంటి ప్రమాద ముండదుకదా అంటున్నాయ్ ఆ చూపులు

పద్మావతి నిర్మల మనసుకు, ధైర్యానికి ఎంతో సంతోష మయింది డాక్టరుకు "మీ రంతగా భయపడ నక్కరలేదు అంగీకరించండి" అన్నాడు డాక్టరు

పద్మావతి తన రక్తాన్నిచ్చి తృప్తిచెందింది నీరసంగా పిల్లల ప్రక్కనే మరొక మంచంపై మైకంతో పరున్నది అనాటి ఉదయమే ఉద్యోగ రీత్యా పల్లెలమీదకు వెళ్ళాడు శేషయ్య రెండు రోజులకుగాని తిరిగిరాడు స్కూలుకు సెలవు పెట్టి ఇంటిపని, వంటపని మొత్తం కృష్ణమూర్తే చూచుకుంటున్నాడు ఏరేమీ భయపడనక్కరలేదని, తిరిగి సాయంత్రం వచ్చి చూసి చెప్పి వెళ్ళాడు డాక్టరు ఆ ధైర్యంతోనే తిరుగుతున్నాడు కృష్ణమూర్తి

పద్మావతి తన మంచంలో కాస్త కదిలినట్లుగ గమనించిన కృష్ణమూర్తి, ఆమె మంచం దగ్గరగా స్టూలు తీసుకొని వెళ్ళి కూర్చున్నాడు తదేకంగా ఆమె ముఖంలోకి చూడసాగాడు "ఆమె ఎవరు? ఏమిటి అనుబంధం?" కృతజ్ఞతతో ఆయన కళ్ళు చెమ్మగిల్లాయి ఆయన మనసు ఆర్ద్రమయి పోయింది

మరునాటి ఉదయానికి పద్మావతి కాస్త తేటపడింది ఇంట్లో ఏపని ముట్టుకోనీయలేదు కృష్ణమూర్తి చిట్టికి, రాముకు రాత్రినుండే జ్వరం తగిలింది ఇంతవరకూ వాళ్ళకు స్పృహ రాలేదు డాక్టరు వచ్చి ధైర్యంచెప్పి వెళ్ళిపోయాడు మధ్యాహ్నానికి జ్వర తీవ్రత తగ్గిందిద్దరకూ స్పృహవచ్చి బాధతో మూలిగారు మరునాటి ఉదయానికి జ్వరం పూర్తిగా వదిలింది కాని పూర్తిగా నీరసించిపోయారు

కళ్ళు తెరచిన రాము జరిగినదంతా చూచాయగా గుర్తించాడు కాస్త వత్తిగిలి చిట్టి నిద్రపోతుండడం చూచి తనూ కళ్ళు మూసుకున్నాడు కాని కొద్దిసేపటికోనే రాము కళ్ళనుండి కన్నీరు కారసాగాయి పద్మావతి రాము మంచంమీదకు వచ్చి కూర్చుంది పమిటచెంగుతో కన్నీళ్ళు తుడిచింది కళ్ళెత్తిచూచాడు రాము — "తల నొప్పిగా ఉన్నదా బాబూ?"

"లేదక్కాయ్"

"మరెందుకు కన్నీళ్ళు" ఎంతో ఆప్యాయంగా చెంపలు నిమురుతూ అడిగింది పద్మావతి వెంటనే జవాబివ్వక కళ్ళు మూసుకున్నాడు రాము తిరిగి కళ్ళెత్తి చూస్తూ "చిట్టికి బాగా దెబ్బ తగిలింది కదక్కాయ్?" అని ప్రశ్నించాడు ఆవేదనాపూరితమైన రాము ప్రశ్నకు పద్మావతి మనసు జాలితో నిండిపోయింది "లేదు బాబూ పెద్ద దెబ్బేమీ తగలలేదు రేపీపాటికి నయమౌతుంది"

"నాన్న యెక్కడక్కాయ్?"

"బజారుకు వెళ్ళాడు బాబూ! ఇప్పుడే వస్తాడు నీకిప్పుడెట్లా ఉన్నది బాబూ?"

"బాగానే ఉన్నదక్కాయ్" సమాధానమిచ్చి కళ్ళు మూసుకున్నాడు రాము మనసులోనికి శేషయ్య అకస్మాత్తుగా గుర్తుకు వచ్చాడు పోలీసులు తప్పు చేసి వారిని తప్పకుండా దండిస్తారని తండ్రి చెప్పిన మాటలు స్మృతికి వచ్చాయి ఆమాటలింకా తన చెవుల్లో ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి

తను చేసిన పని తప్పుకదూ? ఆయన కన్న బిడ్డను క్రింద పడవేసి గాయపరిచాడు అయితే తను కూడా రోడ్డుమీద నృత్యం చేసి... వసిషి

"

గురువు : భరతుడు శ్రీరాముని పాదుకలను శిరస్సు మీద యెందుకు పెట్టుకున్నాడు?

శిష్యుడు : తొడుక్కుంటే అరిగి పోతాయి కనుక.

ప్రసాద్ (సోంపేట)

రాము మనోనేత్రాలకు స్పష్టంగా కనుపించసాగాడు భయంతో నిలువెల్లా వణికిపోయాడు రాము శరీరమంతా చిరుచెమటలు క్రమ్మాయి రాముకు

వణుకుతున్న రామును చూచి భయపడి తాకి చూచింది పద్మావతి ఒళ్ళు చల్లగానే ఉంది మరెందుకు వణుకుతున్నట్లు? అర్థంగాక ఉట్టే పలకరించింది

ఆ పిలుపుతో తనలో చెలరేగిన ఊహాలోకం నుండి ఉలిక్కిపడ్డాడు కళ్ళు తెరచి చూచాడు గాని, తనలోని భయాన్ని తెలియజేయ లేకపోయాడు దీనంగా కళ్ళ నీరు పెట్టాడు పద్మావతి కళ్ళల్లో నీరు నిండింది ఎందుకో ఆమెకే తెలియదు "బాబూ! ఎందుకురా ఏడుస్తావు? యిప్పుడు నీ వంట్లో ఎట్లా ఉన్నదో చెప్పు?" ఆప్యాయంగా కన్నీళ్ళు తుడుస్తూ అడిగింది పద్మావతి

"మామయ్య ఎక్కడక్కాయ్?" తడబడుతూ ప్రశ్నించాడు రాము

"లేరు బాబూ మొన్ననే పల్లెల మీదకు వెళ్ళారు" రాము నోట ఆ ప్రశ్న వచ్చినందుకు ఆశ్చర్యపోతూ జవాబిచ్చింది పద్మావతి

"అయితే చిట్టికి దెబ్బ తగిలిన సంగతి మామయ్యకింకా తెలియదుగా అక్కాయ్?"

"తెలిస్తే ఏం రామూ?" దాని కేలాటి సమాధానమివ్వలేదు రాము "మామయ్య ఎప్పుడొస్తాడు అక్కాయ్?" ఈమారు మరీ ఆశ్చర్యపోయింది పద్మావతి ఇంతకాలమూ తన భర్తకు దూరంగా ఉండే రాము, ఈరోజు ఆయన గురించి తరచి తరచి ప్రశ్నించడం వింతగా ఉంది ఆమెకు. "మధ్యాహ్నానికి వస్తారులే బాబూ!" సమాధానమిచ్చింది

తరువాత రాము మరి మాట్లాడలేదు ప్రక్కకు ఒత్తిగిలి కళ్ళు మూసుకన్నాడు నిద్రపోయాడో లేదో కాని, అలా అనుకొని పద్మావతి అక్కడినుండి లేచిపోయింది

* * *

మధ్యాహ్నానికల్లా శేషయ్య యింటికి చేరాడు. వూళ్ళోకి రాగానే యింటిదగ్గర జరిగినదంతా తెలుసుకున్నాడు ఇంట్లోకి అడుగు పెడుతూనే పద్మావతిని "ఇప్పుడెలా ఉంది" అని ప్రశ్నించాడు నెత్తిమీద టోపీ తీసివేస్తూ

"ఇక భయంలేదని చెప్పి వెళ్ళారు డాక్టరుగారు. ఇప్పుడే కాస్త కన్నుమూశారు"

చిట్టి మంచం దగ్గరగా వెళ్ళి చిట్టి చేయి తన చేతిలోనికి తీసుకుంటూ "జ్వర మేమైనా వస్తుందా పద్మా?"

"రాత్రి వరకు వచ్చింది ఈరోజు కనపడలేదు" జవాబిచ్చింది పద్మావతి ఆ ప్రక్కనే ఉన్న రాము మంచం దగ్గరకు వెళ్ళి నిలబడ్డాడు శేషయ్య నిద్రపోతున్న రామును కొద్దిసేపు పరిశీలనగా చూస్తూ గడిపాడు అంత దగ్గరగా ఉండి రామును నింత రమా చూడడం పడలేదు శేషయ్యకు కళ్ళెత్తి భార్యను చూస్తూ "వీడికి మరీ పెద్ద దెబ్బ తగిలిందటగా పద్మా రాత్రుళ్ళు నిద్రపోతున్నాడా వీడు?"

"నిద్రపోతూనే ఉన్నాడండి ఈవేళ ఉదయమే ఎందుకో కళ్ళ నీరు పెట్టాడు ఎలా వుందిరా అంటే, 'బాగానే ఉందక్కాయ్' అని అన్నాడు ఎందుకు కన్నీరు పెట్టాడో ఎంత అడిగినా ఏమీ చెప్పడు"

శేషయ్య తన చూపును తిరిగి రాము ప్రక్కకు త్రిప్పి జ్వరమేమైనా వస్తుందేమో చూద్దామని రాము చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు రాము నిద్రపోవడంలేదు అలా అని జాగ్రదావస్థలోనూ లేడు కళ్ళు మూసుకొని పడుకున్నాడు కాని, పాపమూ పనిమానసు పరిశోధించి పోతూనే ఉన్నది చిట్టి తన దగ్గర కొస్తుందో లేదో? శేషయ్య మామయ్య తననేం చేస్తాడో? ఈ ఆలోచనలతో సతమతమైపోతున్నాడు రాము శేషయ్య చేతిస్పర్శతో కళ్ళు తెరచిన రాము కెవ్వున కేకపెట్టి స్పృహ తప్పిపోయాడు

శేషయ్య, పద్మావతి రాము కేకకు అదిరిపోయి స్థాణువుల్లా నిలబడిపోయారు జరిగిందేమిటో, జరగబోయే దేమిటో అర్థంకాక భయంతో వణికిపోయారిద్దరూ తన యింట్లో పని చూచుకొంటున్న కృష్ణమూర్తి—ఒక్కఉదుటున పరుగెత్తి

కుంటూ వచ్చాడు. జరిగిన సంగతి శేషయ్యద్వారా తెలుసుకొని ఆ మంచం ప్రక్కనే కూలబడి పోయాడు

శేషయ్య హడావుడిగా వెళ్ళి డాక్టరును వెంట పెట్టుకొని వచ్చాడు రాముని పరీక్షచేసి కలవర పడిపోయాడు డాక్టరు శేషయ్యను చూస్తూ "మీరు చెప్పింది నిజమే అబ్బాయి ఎందువల్లనో పూర్తిగా భయపడిపోయాడు జరిగిందేదో జరిగింది ఇకముందైనా అబ్బాయికి తెలియకుండా దగ్గరకు వెళ్ళకండి" అంటూ తన మందులపెట్టె తెరచి ఇంజక్షన్ సిద్ధంచేసే ప్రయత్నంలో వుండి పోయాడు జవాబేమీ ఇవ్వలేక అక్కడున్న అందర్నీ ఒక్కసారి చూసి తల వంచుకొని నిల బడ్డాడు శేషయ్య

డాక్టరు బయలుదేరుతూ "అబ్బాయికి తిరిగి జ్వరము రావచ్చు కాని, మీరేమీ కంగారుపడ నక్కర లేదు అవసరమైతే నాకు కబురు చేయండి" చిట్టెని చూచి "పాప త్వరలోనే కోలుకుంటుంది" అని వెళ్ళిపోయాడు

వీధిలోనికి డాక్టరుగారిని సాగనంపి తిరిగి వచ్చారు కృష్ణమూర్తి, శేషయ్యలు రాము పెదాలు అస్పష్టంగా కదిలేసరికి శేషయ్య అక్కడనుండి కొస్త యెడంగా వెళ్ళి చూడసాగాడు, రాము తిరిగి తనను చూచి ఎక్కడ భయపడతాడోనని "చిట్టెని ఇంకెప్పుడూ పడవేయనక్కాయ్ తప్పుచేశాను నాన్నా మామయ్యా నన్ను కొట్టమాకు పోలీ సులు తప్పుచేస్తే కొడతారుకదు నాన్నా! చిట్టీ! నా దగ్గరకు రావూ ?" పలవరించసాగాడు రాము

అంతా విని విస్తుపోయింది పద్మావతి తనచేతో రాము నీవు నిమురుతూ బాబాయి కళ్ళలోకి చూచింది కృష్ణమూర్తి దిగులుగా తల వంచు కున్నాడు రాము యిన్నాళ్ళనుండి తనకు దూరంగా యెందుకు తప్పుకొని వెళ్తున్నదీ గ్రహించిన శేషయ్య గాఢంగా నిట్టూర్చి పంచపాళిలోకి వెళ్ళాడు

మరునాటికి మన లోకంలోకి రాగల్గాడు రాము. గడచిన రాత్రంతా పలవరిస్తూనే ఉన్నాడు ఆ అప స్మారకస్థితిలోనే యమయాతన చెందాడు చిక్కి సగమైపోయాడు చిట్టి బాగా కోలుకుంది

కనురెప్ప లెత్తి చుట్టూ భయంగా పార చూచాడు అక్కడే కనిపెట్టుకుని వున్న పద్మావతి రాము తలవెంట్రుకలలో తన వ్రేళ్ళనుంచి దువ్వుతూ "ఎలా ఉంది రామూ ?" అని ప్రశ్నిం చింది రాముకు స్పృహ వచ్చినందుకు మనసు లోనే గుర్తుకొచ్చి దేవుళ్ళందరకూ వేయి దణ్ణాలు పెట్టింది

రాము ఎండిన పెదాలమీద ఒక్క క్షణం హాస రేఖ నాట్యమాడి తిరిగి మాయమయింది అనుమానం రామును వదలలేదేమో తిరిగి చుట్టూ చూడ సాగాడు.

"రామూ! ఎందుకురా అలా చూస్తావు ?"

"మామయ్య" తడబడుతూ అన్నాడు రాము పద్మావతి తనలో ఉబుకుతున్న దుఃఖాన్ని ఆపుకోలేక పోయింది అక్కయ్య దుఃఖించడం రాముకు ఆశ్చర్య మనిపించింది "అక్కయ్య ఎందుకూ యేడవడం? తప్పుచేసిందేమోతను దెబ్బ లెక్కడ తగుల్తాయోనని తన్ను ఏడ్చినా అర్థముంది. మరి

# పసిమనసులు

అక్కయ్య ఏడుస్తుందేం ?" ఈ వూహలతో గుడ్లప్పగించి చూడసాగాడు

తన్ను తాను తమాయించుకున్న పద్మావతి, తన ముఖన్ని రామునుండి చాటు చేసుకొని ముఖం పైట చెంగుతో తుడుచుకుంది తన భర్త భయాన్ని రామునుండి తొలిగించాలన్న సంగతి, డాక్టరుగారి హెచ్చరిక స్మృతికి వచ్చి, రాము ముఖంలోకి తన చూపులను మళ్ళించి అనునయిస్తూ "మామయ్య చాల మంచివారు బాబూ!" అన్నది బదులివ్వక

ఒకడు హడావిడిగా రైల్వే బుకింగ్ ఆఫీసులోకి చొరబడ్డాడు

"జనతా ఎక్స్ప్రెస్ ఎప్పు డొస్తుందో చెపుతారా?" "6-15కి" బుక్కింగ్ క్లర్కు నుండి జవాబు వచ్చింది

"ఓహో - మరి హౌరా మెయిల్ ?"

"7-10కి"

"గుంటకల్ పాసింజర్ ?"

"8-25కి"

"మద్రాసు మెయిల్"

"9-30కి" బుకింగ్ క్లర్కు విసుగ్గా జవాబిచ్చాడు

"మరి మచిలీపట్నం ట్రెయిన్ ?"

"అబ్బబ్బా! మీరు ఇంతకీ ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నారు?"

"అబ్బే - ఎక్కడికి వెళ్ళటం లేదు! పట్టాలు దాటి అటు ప్రక్కకు అపాయం లేకుండా వెళ్లాలని!"

భూమాదేవి (హైదరాబాదు)

నిశ్శబ్దంగా అక్కయ్యను చూస్తూ వూరుకున్నాడు రాము

"నీవు భయపడుతున్నావని తెలిసి మీ మామయ్య ఇంట్లోకి గూడా రావడంలేదు రామూ! 'మా రాముకు నేను పగవాడి నయ్యాను నేనేం పాపం చేశా' నని రాత్రంతా ఎంతో బాధపడ్డారు" కళ్ళ నీరు పెట్టి తన భర్త దుఃఖాన్ని వ్యక్తపరచింది పద్మావతి

అదంతా విని నిర్ఘాంతపోయాడు రాము ఆశ్చ ర్యంతో తన కళ్ళు పెద్దవిచేసి చూడసాగాడు అక్క య్యను "నిజం బాబూ! అక్కయ్య మాటలను నమ్మలేవా ? నీవేక్షణంలో కళ్ళుతెరచి తిరిగి తనను చూచి భయపడతావోనని మీ మామయ్య బయటే ఉంటున్నారు రామూ!"

తన చెవులను తానే నమ్మలేనంతగా ఉన్నాయి అక్కయ్య మాటలు రాముకు

పద్మావతి తను చెప్పిన సంగతి బుజువుచేసుకో డానికి బయట కూర్చున్న కృష్ణమూర్తిని పిలుచు కొని వచ్చింది "ఎలా ఉంది రామూ!?" వస్తూనే ప్రశ్నించాడు కృష్ణమూర్తి.

"బాగానే ఉంది నాన్నా!"

"చూడు బాబాయ్! ఎంత చెప్పినా రాము నా మాటలు నమ్మడంలేదు" ఫిర్యాదు చేసింది పద్మావతి

కన్నబిడ్డ ముఖంలోకి దిగులుగా చూస్తూ "నేను చెప్పింది గుర్తుందా రామూ ? పోలీసులు ఎవర్ని కొడతారన్నాను నీతో ? తప్పుచేసినవారినే వాళ్ళు దండిస్తారనేగా చెప్పింది నేను ?" ప్రశ్నిం చాడు కృష్ణమూర్తి

అవునన్నట్లు తలూపాడు రాము

"నీవేమీ కావాలని తప్పు చేయలేదు రామూ! కావా లని చిట్టెని నీవు క్రింద పడేస్తావా ? నాతో చెప్పు నీవు చిట్టి నెప్పుడైనా ఏడ్పించావా ? ఆటలో పొరపాటున జారి క్రింద పడింది దెబ్బ తగిలింది. అంతేకదూ ?"

అవును మరి తను కావాలని చిట్టెని క్రింది పడవేయలేదుగా ? ఈ విషయము తనమనసు కింతవరకు స్ఫురించనందుకు విస్తుపోయాడు రాము తండ్రి కళ్ళలోకి కొన్ని క్షణాలు చూచి సిగ్గుంగా కళ్ళు మూసుకున్నాడు క్షణక్షణానికి రాము ముఖంలో కలుగుతున్న మార్పును గమ నించిన కృష్ణమూర్తి, పద్మావతి వెంటపెట్టుకొని నిశ్శబ్దంగా ఆ చోటు వదిలాడు

నెల గడిచింది చిట్టితోపాటు రాము కూడా పూర్తిగా కోలుకున్నాడు యథాప్రకారం తండ్రితో కలిసి స్కూలుకు వెళ్ళి వస్తున్నాడు ఒకనాడు సాయంత్రం రాము తండ్రితో పాఠశాలనుండి ఇంటికి వస్తూ యున్నాడు బజారులో కొంత దూరము వచ్చేసరికి అక్కడ చాలమంది గుమి గూడి చప్పట్లు చరుస్తూ ఉండడం చూచాడు రాము ఉదేమిటో చూచి వద్దామని తండ్రి చేయి వదిలి పరుగెత్తుకుంటూ ఆ గుంపులో కలిశాడు వారి మధ్య ఏదో పాట పాడుతూ నాట్యంచేస్తున్న మనిషిని గుర్తుపట్టాడు అవును ఆ మనిషే సందేహంలేదు భయంతో రాము శరీరం చలువలు క్రమ్మినట్లయింది అనుమానంగా చుట్టూ చూచి పోలీసు లెవ్వరూ కనుపించకపోవడంతో కొస్త స్థిమితపడ్డాడు కాని యిప్పుడే పోలీసు లెవరైనా యిటు వస్తే ? అమ్మో! ఆ మనిషిని చావ గొడతారు ఈ భావం తిరిగి భయభ్రాంతుణ్ణి చేసివైచింది అక్కడ నిలువలేక ముందు పోయి తండ్రిని ఉరుకులు పరుగులమీద అందుకున్నాడు. "నాన్నా!" రొప్పుతూ మరేమీ చెప్పలేక బెదు రుతూ తండ్రిని, తను దాటి వచ్చిన గుంపును చూస్తూ వూరుకున్నాడు

"ఏమిట్రా ? ఏమైంది ?" రాము పాలికం గమనించిన కృష్ణమూర్తి ఆదుర్దాతో ప్రశ్నించాడు.

"అదికాదు నాన్నా! ఆ మనిషి లేడూ .

ఆ మనిషేమో మళ్లీ అక్కడ ఆడితేనున్నాడికి పోలీసులు చూస్తే పాపం కొడతారు నాన్నా !''

''పోలీసులు కొడతారా ? పూరకే ఎందుకు కొడతారు ? అసలా మనిషెవరురా ?''

''నిజం నాన్నా ఆ మనిషిని కొడతారు నేను చూశానుగా యిదివరకు '' గత దృశ్యం కళ్లముందు మెదిలి భయంతో దగ్గరగా వచ్చి తండ్రి చేయి గట్టిగా పట్టుకున్నాడు రాము

''నీవనే దేమిట్రా యిదివర కొకసారి చూశావనా ?'' అవునన్నట్లు దీనంగా తలూపాడు రాము ఆలోచిస్తూ నిలబడ్డాడు కృష్ణమూర్తి రాము భయానికి కారణ మిదేనా ఏం కొంపతీసి చటుక్కు స్మృతికి వచ్చి వెనుతిరిగి ఆశ్చర్యంగా కొద్ది దూరంలో ఉన్న ఆ గుంపును చూడసాగాడు రాము భయానికి గల కారణమేమిటో తెలిసికోవాలన్న ఆసక్తి ఎక్కువై వెంటనే రామును వెంటపెట్టుకొని గుంపు దగ్గరకు చేరాడు

''భయమేస్తుంది నాన్నా ''

''నే నున్నానుగా, భయంలేదులే నాతోటిరా'' అని రాము చెయ్యి పట్టుకొని, అడ్డమున్నవారిని ఒత్తిగించుకుంటూ లోనికి పోయి ఆశ్చర్యపోయాడు

''రామూ ! అతనేనా ?''

''అవును నాన్నా !''

''నీకు బాగా గుర్తేనా ?'' అవునని తిరిగి తలూపాడు రాము ఎగురుతున్న ఆ మనిషిని దిగులుగ చూస్తూ ''సరే ఇకరా వెళ్దాం'' అంటూ వెనుతిరిగిన తండ్రిచేతి నలాగే అంటిపట్టుకొని నడిచాడు రాము కొద్ది దూరం నడిచిన తరువాత ''రామూ ! ఆ మనిషెందుకురా అట్లా ఎగురుతూ ఉన్నాడు ?'' ప్రశ్నించాడు తండ్రి ఏమీ జవాబేమీ యివ్వలేక చిన్నముహం పెట్టాడు రాము

''చూడు రామూ ! అట్లా నేనెప్పుడైనా బజార్లో గెంతులు వేశానా ?'' ఆ ప్రశ్నకు తండ్రిని నిర్ఘాంతపోయి చూశాడు రాము తన తండ్రి నడిబజారులో గెంతులువేయడమా ? ఛీ ! ఛీ ! తప్పు కదూ ! ? మరి ఆ మనిషెందుకు ఎగురుతున్నట్లు ? అనుమానం, ఆసక్తి ఎక్కువై విస్తుపోయి తండ్రిని దీనంగా చూశాడు రాము

''రామూ ! వాడొక త్రాగుబోతు పైపెచ్చు దొంగ ఆ పాపిష్టివాడు సారాయి త్రాగి రోజూ వాడి భార్యనీ, బిడ్డల్నీ చాల కష్టపెడుతుంటాడని విన్నాను ఆ తర్వాత దొంగగా మారి అనేకసార్లు జైల్లో ఎడ్డాడు అలాంటి చెడ్డవాళ్లను పోలీసులు దండించకుంటే మనల్ని బ్రతుకనిస్తారా రామూ ? వాడు మంచివాడా ? కొడుకు కళ్లలోకి పాలోపనగా చూశాడు కృష్ణమూర్తి విని పోయిన రాము మరాధా, మివ్వలేకపోయాడు కొంతగా యిల్లు చేరారు

రాత్రి భోజనానికి వంటఎని మొదలెట్టాడు కృష్ణమూర్తి తన పుస్తకాల ఎంచిని వంచెకు తగిలించి కుర్చీలో కూర్చుండిపోయాడు రాము ... మనసులో ఇంతకాలమూ మంచివాడ గా, ఉదాయ కుడుగా ఉన్న మనిషి, హఠాత్తుగా త్రాగుబోతుగా, దొంగగా మారిపోవడం వింతగా ఉంది ... ఉన్నట్లుంది ఇన్నాళ్ళు తాను ... బాధ ఉద్గ రహితమని తెలుసుకొని సిగ్గుతో ముడుచుకుపోయాడు.

సాయంత్రం ఆరు గంటలు దాటింది స్నానం చేసి బయట వంచపాళిలో చిట్టిని ఆడించుతూ కూర్చున్నాడు రాము అంతలో సైకిలు గంట విని తలెత్తి చూశాడు శేషయ్య మామయ్య తండ్రిని చూచిన చిట్టి కిలకిల నవ్వుతూ దోగాడుతూ ఎదురు పోయింది తండ్రికి. అలవాటు ప్రకారం ప్రక్కకు తప్పుకొని ఇంట్లోకి వెళ్లిపోయాడు రాము

చిట్టిని నవ్విస్తున్న మామయ్య మాటలు రాముకు వినపడ్తూనే ఉన్నాయి మామయ్య చిట్టినెలా ఆడించేదీ చూచెరుగడు అసలు శేషయ్య అక్కడ ఉన్నంతవరకూ ఆ యింటి ఛాయలకు కూడా వెళ్లెరుగడు చిట్టిని ఎలా ఆడిస్తాడో నన్న భావ మింతవరకెప్పుడూ కలుగలేదు రాముకు అయినా యిప్పుడు చూస్తే మెల్లమెల్లిగా వాకిలి దగ్గరకు పోయి లోనికి తొంగిచూశాడు శేషయ్య తన చేతిలోని చిట్టిని తల్లికిచ్చి నెత్తిమీదున్న టోపీని టేబుల్‌మీద పెట్టాడు వెనుతిరిగి వాకిలి దగ్గర ఎవరో ఉన్నట్లు గమనించి రెండడుగులు ముందుకు వేసి రామును గమనించి అక్కడే ఆగిపోయాడు రామును చూచి పద్మావతి ఒక్క క్షణం ఆశ్చర్యపడి, దగ్గరగా వచ్చి ''చిట్టి కోసమా రామూ ! తీసుకో మామయ్యకు నీళ్లు తోడాలి'' అంటూ అందించింది ఊహించితంగా అందుకొని నిర్ఘాంతో వెనుతిరిగాడు రాము

స్నానం ముగించిన శేషయ్య చిట్టిని కేకపెట్టాడు కేక విన్న రాము చిట్టి నెత్తుకొని వాకిలి దగ్గరకు వచ్చి నిలబడ్డాడు తండ్రినుండి విజ్ఞానం నేర్చుకున్న రాము మామయ్య దగ్గరకు ఎప్పుడు వెళ్దామా అని ఆరాటపడుతూ ఉన్నాడు కానీ ఆ పసివాణ్ణి సిగ్గు, కొత్త భయమూ ఇంకా ఒడుగు ముందుకు వేయనీయడంలేదు హరిచేన్‌లాంతరు వెలుగులో గడప దగ్గర చిట్టి నెత్తుకొని నిలబడ్డ రామును చూచి ఏమీ చేయాలో తోచక గదిలోనే ఉండి చిట్టిని పిలుస్తూ నిలబడిపోయాడు

''చిట్టి నవ్వుతూ తన చేతులు తండ్రి దిక్కుకు చాపింది అక్కడే దింపి వెళ్లడమా, లోనికి తీసుకొని వెళ్లడమా ? ఏటూ తోచక తికమక పడ్డాడు. కొద్ది క్షణాలు రాము చివరకు మనసు చిక్కబట్టుకొని అడుగులో అడుగు వేసుకొంటూ మామయ్య ముందుకు తల వంచుకొని నడిచాడు తన ముందుకు వచ్చి నిలబడ్డ రామును చూచి నిర్ఘాంతపోయాడు శేషయ్య తటపటాయిస్తూ రాము భుజంమీద చేయి వుంచాడు మామయ్య చేతి స్పర్శకు రాము శరీరం పులకరించినట్లయింది కళ్లు పైకెత్తి అమాయకంగా దీనంగా చూశాడు రాము శేషయ్య మనసు సంతోషంతో నిండిపోయింది తన్ను తాను మరిచి అమాంతంగా రామును ఎత్తి తన గుండెకు గాఢంగా హత్తుకొని ముద్దులతో ముంచివేశాడు ఆ వత్తిడికి బాధ కల్గి చిట్టి ఏడ్వ నారంభించింది తను చేస్తున్న పని అప్పటికిగాని శేషయ్యకు తెలిసిరాలేదు నవ్వుకొంటూ వెంటనే వారిద్దరినీ మెల్లగా క్రిందకు దించి భార్యను దగ్గరగా కేక పెట్టాడు

అంత పెద్ద కేకకు వంటింట్లో ఉన్న పద్మావతి హడావుడిగా అక్కడకు చేరింది ''చూశావా పద్మా ! రాముడు నాకు ఒక్కడు '' అంటూ తిరిగి రాముణ్ణి, వాడి చంకలోని చిట్టిని మార్చి మార్చి ముద్దులు కురిపించసాగాడు కృష్ణమూర్తి

ఎన్నో రోజులబట్టి తను కోరుకొన్న దృశ్యం హఠాత్తుగా చూచి నిర్ఘాంతపోయింది పద్మావతి తన భర్త పొందుతున్న ఆనందాన్ని, ఆవేశాన్ని చూస్తున్న ఆమెకళ్లు సంతోషంతో చెమ్మగిల్లాయి ఏడుస్తున్న చిట్టిని తీసుకొని తన హృదయానికి హత్తుకొంది

చేసే పూజాకార్యంలోనే ఆపి అక్కడకు వచ్చిన కృష్ణమూర్తిని అక్కడెవ్వరూ గమనించలేకపోయారు నీళ్లు నిండిన కళ్లను తుడుచుకొంటూ మెల్లగా తన పూజామందిరానికి తిరిగి చేరుకున్నాడు ★

